నేడు గ్రూప్-3 పరీక్ష

- ఏర్పాట్లు పూర్తి
- అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) జే అరుణశ్రీ

పెద్దపల్లి కమాన్, నవంబర్ 16: జిల్లాలో ఆదివారం నిర్వహించే గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జే అరుణశ్రీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 18 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, 8,947మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు చెప్పారు. ఆదివారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్లు, సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని వివరించారు. ప్రతి మూడు పరీక్షా కేంద్రాలకు తహసీల్దార్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశామన్నారు. కేంద్రాల్లో చీఫ్ సూపరిడెంట్‌కు తప్ప ఎవరికీ సెల్‌ఫోన్ అనుమతి లేదన్నారు. కేంద్రాల్లోకి అభ్యర్థులను మొదటి సెషన్‌లో ఉదయం 8.30గంటలకు, మధ్యాహ్నం 1.30 గంటలకు అనుమతిస్తామన్నారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

పరీక్షకు పటిష్ట బందోబస్తు

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 16: జిల్లాలో జరిగే గ్రూప్-3 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గోదావరిఖని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బాలికల జూనియర్ కళాశాల, చైతన్య డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి రెండు గంటల ముందే కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

అభివృద్ధికి కలిసిరండి

కోల్‌సిటీ, నవంబర్ 16: రామగుండం నగర అభివృద్ధికి కలిసిరావాలని సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్‌ఎఫ్‌సీఎల్ సంస్థల అధికారులకు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సూచించారు. ఈ మేరకు నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం మేయర్ అనిల్‌కుమార్, కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), నగర పాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీతో కలిసి అభివృద్ధి పనులపై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తమ క్వార్టర్లతోపాటు పరిసర డివిజన్లలోని ప్రైవేట్ ఇండ్లలో కూడా పారిశుధ్య నిర్వహణ, వీధిదీపాలు తదితర సేవలందించాలన్నారు. అలాగే సీఎస్ఆర్ నిధులు నగర అభివృద్ధికి కేటాయించాలన్నారు. వారంలోగా ప్రణాళిక రూపొందించుకొని పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. ఇక్కడ తహసీల్దార్ కుమారస్వామి, ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్, సింగరేణి ఆర్జీ-1,2 అధికారులు వరప్రసాద్, జితేందర్‌సింగ్, ఎర్రన్న, ఎన్టీపీసీ అధికారులు సూర్యనారాయణ, ప్రవీణ్‌చౌదరి, ఆర్‌ఎఫ్‌సీఎల్ అధికారులు వెంకటరెడ్డి, వంశీకృష్ణ, తదితరులు ఉన్నారు.

ఫిర్యాదులపై స్పందించాలి

కాల్వశ్రీరాంపూర్, నవంబర్ 16: దళితుల ఫిర్యాదుపై పోలీస్ అధికారులు వెంటనే స్పందించి కేసులు నమోదు చేయాలని జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచంద్రం కోరారు. శనివారం ఆయన మండల కేంద్రంలో పర్యటించి, మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీల న్యాయపరమైన హామీలకు భంగం కలుగవద్దనే ఉద్దేశంతో కేంద్రం ఎస్సీ, ఎస్టీ జాతీయ కమిషన్ ఏర్పాటు చేసిందన్నారు. దళితులపై జరుగుతున్న దాడుల గురించి డీజీపీని కలిసి వివరించామన్నారు. హరిజన, గిరిజన కుటుంబాలకు ప్రభుత్వాలు సబ్సిడీ అందించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే నేరుగా కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు.

ఉత్పత్తిపై జీఎం సమీక్ష

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 16: సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకతపై శనివారం కాన్ఫరెన్స్ హాల్‌లో ఏరియా జీఎం బండి వెంకటయ్య ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఓసీపీ-3 ప్రాజెక్టు ఉత్పత్తి లక్ష్యాయాలను సాధించడంపై దృష్టిసారించాలని తెలిపారు. పని గంటలను పెంచాలని, బొగ్గు ఉత్పత్తికి అనుగుణంగా పని స్థలాలను సిద్ధం చేసుకోవాలని కోరారు. వకీలుపల్లి గనిలో ఎల్‌హెచ్‌డీ యంత్రం పనితీరు, పని స్థలాల పెంపుపై చర్చించి పలు సూచనలు చేశారు. ఇక్కడ ఎస్‌వోటూ జీఎం ఎం రాముడు, ప్రాజెక్టు అధికారి మధుసూదన్, వీకేపీ ఏజెంట్ నెహ్రూ, ఇంజినీర్ నర్సింహరావు, తదితరులు ఉన్నారు.

చైల్డ్ హెల్ప్‌లైన్‌పై అవగాహన

అంతర్గాం, నవంబర్ 16: కుందనపల్లిలో గల కేజీబీవీ పాఠశాలలో శనివారం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098పై కేస్ వర్కర్ బీ మమత, ఐసీపీఎస్ సోషల్‌వర్కర్ శ్రీనివాస్ అవగాహన కల్పించారు. 1098 ద్వారా బాల్య వివాహాలు, బాలకార్మికులు, బడిబాట పిల్లలు, తప్పిపోయిన పిల్లలు, లైంగిక వేధింపులపై బాలల హక్కులపై, అక్రమ దత్తత పిల్లలపై తదితర విషయాలను తెలియజేయవచ్చన్నారు. చిన్నారులు ఆపదలో ఉంటే 1098కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

WANTED HELPERS
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-AII

CERTIFICATES MISSING
★I Dasari Ravinder father of Dasari Rahul. Residence of housing Board Colony with H.NO: MIG-1-129. Karimnagar. I taken Certificates of my son 1) No property Certificate (No:CS/1121/23,29/1/26) 2). No earning certicate (NO: 15/1121/23,29/1/24) 3).Unemployment Certificate (NO: C5/1121/2023 29/124) from MRO officie Karimnagar. I lost this Certificates where I am travelling from Kamman to Busstand. If anyone found please handover to me M:98853448421.
NTW-17374

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

స్వచ్ఛ రామగుండంగా తీర్చిదిద్దండి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ₹1.04 కోట్లతో పారిశుధ్య వాహనాలు ప్రారంభం

కోల్‌సిటీ: నూతన పారిశుధ్య వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, కలెక్టర్ కోయ శ్రీహర్ష

కోల్‌సిటీ, నవంబర్ 16: స్వచ్ఛ రామగుండంగా తీర్చిదిద్దేందుకు నగర పాలక సంస్థలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగుపడాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. రామగుండం కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో శనివారం ₹1.04కోట్లతో కొనుగోలు చేసి పారిశుధ్య నూతన వాహనాలను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి ఆయన ప్రారంభించారు. బల్దియాలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేసేందుకు ఐదు ట్రాలీలతో కూడిన ట్రాక్టర్లు, 8ఇతర భారీ వాహనాలు, 70ట్రిబుల్ లిట్టర్ బిన్స్, 100 రెండు చక్రాల బారోలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య విభాగం బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యల తీసుకుంటుందన్నారు. ఇక్కడ మేయర్ అనిల్‌కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

విజ్ఞాన సందర్శనలతో ప్రయోజనం

పెద్దపల్లి కమాన్, నవంబర్ 16: విద్యార్థులు అప్పుడప్పుడు విజ్ఞాన సందర్శనలు చేయడం ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. ఇటీవల పెద్దపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు విజ్ఞాన సందర్శనకు వెళ్లిరాగా, శనివారం స్థానిక పాఠశాల లో విద్యార్థులను కలిసిన కలెక్టర్ వారితో కాసేపు పలు అంశాలపై ముచ్చటించారు. టీహబ్, టీ వర్క్స్‌లను సందర్శించిన విద్యార్థుల అనుభవాలు, వారు నేర్చుకున్న నూతన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శన తో నూతన ఆవిష్కరణలు చేయాలని ఉందని విద్యార్థులను తమ అభిప్రాయాలను వివరించగా, కలెక్టర్ వారిని అభినందించారు. భవిష్యత్‌లోనూ మరిన్ని విజ్ఞాన సందర్శనలకు వెళ్లేందుకు ప్రణాళిక చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇక్కడ స్కూల్ ఇన్‌చార్జి హెచ్‌ఎం సురేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, మంజుల, రవి, విద్యార్థులు ఉన్నారు.

జిల్లా డయాగ్నోస్టిక్ హబ్‌కు మొదటి స్థానం

పెద్దపల్లి, నవంబర్16: తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్ టెస్టుల ఫలితాలు రోగులకు అందించడంలో జిల్లా టీ హబ్ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. డయాగ్నోస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 6 గంటల వ్యవధిలో ఫలితాలు అందిస్తున్నామని, దీనిని 4గంటలకు తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం, ఎన్‌సిడీ సర్వే, డయాగ్నోస్టిక్ హబ్, పాలాటివ్ కేర్, టీబీ నియంత్రణ అంశాలపై వైద్యాధికారులతో సమీక్షించారు. జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల్లో మరింత మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ అన్న ప్రసన్న కుమారి పాల్గొన్నారు.

19న దివ్యాంగులకు ఆట పోటీలు

కలెక్టరేట్ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 19న దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరుగుపందెం, షార్ట్‌పుట్, చెస్, క్యారం, మూడు చక్రాల సైకిల్‌తో పరుగు పందెం పోటీలు నిర్వహిస్తారని వెల్లడించారు. ఆసక్తి గల దివ్యాంగులు ఉదయం 8గంటల లోగా పరేడ్ గ్రౌండ్‌కు రావాలని ఆయన సూచించారు.

గుండె జబ్బు లకు చికిత్స

పుట్టుకతో గుండెజబ్బుతో ఇబ్బంది పడుతున్న చిన్నారులకు వైద్య చికిత్స అందిస్తున్నామని కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్‌బీఎస్‌కే ద్వారా జూలై నెల నుంచి జిల్లాలోని పాఠశాలల్లో నిర్వహించిన మెడికల్ క్యాంపులో 36 మంది గుండె జబ్బులు గల చిన్నారులను గుర్తించామని తెలిపారు. హైదరాబాద్‌లోని అపోలో దవాఖాన ద్వారా ఇప్పటి వరకు 19మంది చిన్నారులకు హార్ట్ సర్జరీ చేయించామని తెలిపారు. గుండె జబ్బు గల చిన్నారులకు మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు కృషి చేస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ అన్న ప్రసన్నకుమారి, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్, ఆర్‌బీఎస్‌కే మొబైల్ హెల్త్ టీమ్స్‌ని అభినందించారు.

కలెక్టర్‌ని కలిసిన జీఎం

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 16: సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య, ఎస్‌వోటూ జీఎం రాముడు కలెక్టర్ కోయశ్రీహర్షను కలెక్టరేట్‌లో పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఆర్జీ-2 ఏరియా విస్తరణ కోసం భూసేకరణ, ప్రాజెక్టు విస్తరణ కోసం అనుమతులపై ఆయనకు విన్నవించారు. అలాగే రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌ను ఆర్జీ-2 ఏరియా జీఎం వెంకటయ్య, ఎస్‌వోటూ జీఎం రాముడు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ప్రభుత్వపరంగా డివిజన్ అభివృద్ధి, విస్తరణ కోసం సహకరించాలని కోరారు.

రిన్నోవేషన్ పనుల పరిశీలన

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 16: గోదావరిఖనిలో ప్రభుత్వ జనరల్ దవాఖానలో రిన్నోవేషన్ పనులను కలెక్టర్ కోయ శ్రీహర్ష తనిఖీ చేశారు. లేబర్ గది, ఎంఐసీయూను సందర్శించారు. దవాఖాన ప్రాంగణంలో రోడ్డు పనులు, నర్సింగ్ కళాశాల కోసం ప్రతిపాదించిన భవనాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. ఇక్కడ గైనకాలజిస్ట్ హెచ్‌వోడీ డాక్టర్ అరుణ, ఆర్ఎంవో అప్పారావు ఉన్నారు.

నేడు 'ప్రజా వంచన' నిరసన

కమాన్‌పూర్, నవంబర్ 16: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్‌లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 9గంటలకు ప్రజా వంచన నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నా.. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420హామీలు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ ప్రజా వంచన నిరసన ప్రదర్శన కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఎల్‌వోసీ అందజేత

ముత్తారం, నవంబర్ 16: అడవిశ్రీరాంపూర్‌కు చెందిన సొల్లు సాత్విక్ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చులకు కోసం మంత్రి శ్రీధర్‌బాబు రూ.2.50లక్షల ఎల్‌వోసీ మంజూరు చేశారు. ఈ మేరకు ఎల్‌వోసీ మంజూరు పత్రాన్ని బాధిత కుటుంబానికి నాయకులు అందజేశారు.

వడ్లు ఇంకెప్పుడు కొంటరు?

కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో నందిమేడారంలో ధాన్యంతో నిండిపోయిన సెంటర్

- నందిమేడారంలో ప్రారంభంకాని ధాన్యం కొనుగోళ్లు
- పాత సెంటర్ ఇన్‌చార్జిని మార్చాలని ఓ రాజకీయ పార్టీ అభ్యంతరం
- రోజుల తరబడి సెంటర్‌లోనే ధాన్యం
- ఆందోళనలో అన్నదాతలు

ధర్మారం, నవంబర్ 16: నందిమేడారం సింగిల్‌విండో సొసైటీ పరిధిలో 17కొనుగోలు కేంద్రాలు ఉండగా, ఇప్పటివరకు 16సెంటర్లలో వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. కానీ సింగిల్‌విండో సొసైటీ ఉన్న నందిమేడారంలో మాత్రం రాజకీయ జోక్యంతో కొనుగోళ్లు జరగడం లేదు. ఓ రాజకీయ పార్టీ నాయకులు తమ పార్టీకి చెందిన వారే సెంటర్ ఇన్‌చార్జీలుగా ఉండాలని, పాతవారిని తొలగించాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. రాజకీయ జోక్యంతో ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం తేమశాతం వచ్చినా.. ఇంకెప్పుడు కొంటారని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇంకెన్ని రోజులు కొనుగోళ్ల కోసం వేచి చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పందించి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించేలా చూడాలని స్థానిక రైతులు కోరుతున్నారు. కాగా, నందిమేడారంలో సెంటర్ ఇన్‌చార్జిల విషయం ఓ కొలిక్కి వచ్చిందని, రెండు రోజుల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ప్రారంభిస్తామని నంది మేడారం సింగిల్‌విండో సీఈవో రాసూరి మల్లేశం తెలిపారు.

వడ్లు కొనేటోళ్లు లేరు..

వారం రోజుల కింద సెంటర్‌కు వడ్లు తెచ్చిన. తేమశాతం రావడంతో వడ్లు అమ్మడానికి ఎదురుచూస్తున్న. ఈ కేంద్రంలో నిర్వాహకుల జాడలేదు. కేంద్రం ఇన్‌చార్జిలను మార్చాలని ఇక్కడ ధాన్యం కొంటలేరు. రోడ్డు పక్కనే వడ్లు పోసిన. ఇప్పుడెమో వడ్లు కొంటలేరాయె. ఏం చేయాల్నో తెలియడం లేదు. అధికారులు పట్టించుకుని వడ్లు కొనాలె.

- వేల్పుల రాజమల్లయ్య, రైతు(నంది మేడారం)

శంకరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పుట్ట మధూకర్, నేతలు

బాధిత కుటుంబాలకు పుట్ట మధూకర్ పరామర్శ

ముత్తారం, నవంబర్ 16: మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కోలేటి శంకరయ్య, అడవిశ్రీరాంపూర్‌కు చెందిన అల్లంల ఐలయ్య ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతిపెద్ది కిషన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, మాజీ వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్‌రావు, సింగిల్‌విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు నూనె కుమార్, అడవిశ్రీరాంపూర్ మాజీ ఉపసర్పంచ్ మద్దెల దివాకర్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, సింగిల్‌విండో మాజీ వైస్‌చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, నాయకులు పప్పు చంద్రమౌళి, రవి, బేద సంపత్, గట్టు రమేశ్ ఉన్నారు.

ఒకే ఇంటిలో ఇద్దరికి జాబ్స్

ప్రవీణ్‌కుమార్

ధర్మారం, నవంబర్16: మండలంలోని గిరిజనతండా లంబాడీతండా(బి) కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు నున్నావత్ మోతీలాల్ నాయక్-లలిత దంపతులకు కూతురు రోజా, కుమారుడు ప్రవీణ్ కుమార్ ఉన్నారు. ప్రస్తుతం మోతీలాల్ నాయక్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా పని చేస్తున్నాడు. రోజా పీజీ (ఎమ్మెస్సీ), పవీణ్‌కుమార్ బీటెక్ పూర్తి చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023లో గురుకులాల్లో టీచర్ల భర్తీకి నోటిఫికేషన్ వేయగా, అదే ఏడాది ఆగస్టులో రోజా పరీక్ష రాసింది. 2024మార్చిలో విడుదలైన ఫలితాల్లో ఎస్‌జీటీగా ఎంపికై, ప్రస్తుతం భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం గాంధీనగర్ గురుకుల బాలికల పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నది. అదేవిధంగా ప్రవీణ్ కుమార్ గత బీఆర్ఎస్ ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీ గ్రూప్-4 ఉద్యోగాల భర్తీ కోసం 2023లో నోటిఫికేషన్ ఇవ్వగా అదే ఏడాది ఆగస్టులో పరీక్ష రాశాడు. తాజాగా విడుదలైన ఫలితాల్లో మున్సిపల్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యాడు. ఒకే ఇంటిలో ఇద్దరు ఉద్యోగాలు సాధించడంతో గ్రామస్తులు అభినందించారు.

అలరించిన ఎన్టీపీసీ స్వర్ణోత్సవాలు

జ్యోతినగర్, నవంబర్ 16: ఎన్టీపీసీ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా శనివారం రాత్రి టౌన్‌షిప్‌లోని మహాత్మాగాంధీ స్టేడియంలో చేపట్టిన ఎన్టీపీసీ స్వర్ణోత్సవాలు అలరించాయి. మెగా డ్రోన్‌షో కల్చరల్ నైట్‌లో బాలీవుడ్ స్టార్ గాయకులు హోరెత్తించాయి. శాస్త్రీయ నృత్య కళాకారుల ప్రదర్శన ఆకట్టుకుంటున్నది. ఈ వేడుకలకు ఎంపీ వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇక్కడ ప్రభుత్వ సలహాదారుడు హర్కల వేణుగోపాల్, ఎస్సీ కమిషన్ సభ్యుడు రాంచందర్, ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సదరన్ రీజియన్ ఈడీ కేదార్ రంజన్‌పాండు, ఎమ్మెల్యేలు మక్కాన్‌సింగ్, వినోద్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్, ఎన్టీపీసీ ఎన్‌బీసీ మెంబర్ సలీంపాషా ఉన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల అందజేత

మంథని రూరల్, నవంబర్16: ఆరెంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ కోయ శ్రీహర్ష ఇటీవల సందర్శించారు. ఏమైనా ఇబ్బందున్నాయా అని విద్యార్థులను అడగగా, సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో దూర ప్రాంతం నుంచి కాలినడకన వస్తున్నామని నలుగురు పదో తరగతి విద్యార్థులు కలెక్టర్‌కు చెప్పారు. ఆయన వెంటనే స్పందించి సైకిళ్ల కొనుగోలుకు అవసరమయ్యే నిధులను మంజూరు చేయాలని పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్‌ను ఆదేశించారు. ఈ మేరకు కొనుగోలు చేసిన సైకిళ్లను పాఠశాల హెచ్‌ఎం బెజ్జాల శ్రీలత, ఏఏపీసీ చైర్మన్ ప్రేమలత చేతులమీదగా శనివారం విద్యా ర్థులకు అందించామని కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు.

జోనల్ మీట్‌లో 'గురుకులం' విద్యార్థుల సత్తా

మంథని, నవంబర్ 16: ములుగు జిల్లా జాకారంలో నిర్వహించిన కాళేశ్వరం జోనల్ మీట్‌లో మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులపాఠశాల, కళాశాల(బాలురు) విద్యార్థులు సత్తాచాటి ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. 20 పతకాలతోపాటు అండర్-19 ఓవరాల్ చాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకున్న క్రీడాకారులకు శనివారం పాఠశాల, కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ శ్రీనాథ్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు సన్మానించారు. ఇక్కడ వైస్ ప్రిన్సిపాల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేశ్, పీడీ రమేశ్, పీఈటీ పుష్పలత, తెలంగాణ తేజ ఎడిటర్ మొగురం రమేశ్, మంథని పేరెంట్స్ కమిటీ చైర్మన్, టీజీపీఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర నిజనిర్ధారణ కమిటీ కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి ధార మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కల్లెపెల్లి సతీశ్, టీజీపీఏ జిల్లా అధ్యక్షుడు సిలుముల సంజీవ్, పేరెంట్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి అయిలి ప్రణీత్ పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి దాతలు సహకరించాలి

సుల్తానాబాద్, నవంబర్ 16: నీరుకుళ్ల రోడ్డులోని అయ్యప్ప దేవాలయాభివృద్ధికి దాతలు సహకరిచాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ కోరారు. శనివారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడిగా అంతటి అన్నయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అయిల రమేశ్, శనిగరపు శంకరయ్య, అధ్యక్షుడిగా బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మాటేటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా దుగ్యాల సంతోష్‌రావు, కోశాధికారిగా అల్లం సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా లెక్కల గంగాధర్, పల్ల సురేశ్, గరిగే శ్రీనివాస్, ఎర్రవెళ్లి సుధీర్‌రావు, వెగోళం శంకర్, తమ్మనవేని సతీశ్, రవీందర్, శ్రీధర్, బండారి సూర్యను ఎన్నుకున్నారు.

మహారాష్ట్ర ఓటర్లకు వేతనంతో సెలవు

పెద్దపల్లి, నవంబర్16: మహారాష్ట్రలో శాసనసభ ఎన్నికల పోలింగ్ ఈనెల 20న జరగనున్న నేపథ్యంలో ఇక్కడి పరిశ్రమలు, దుకాణాల్లో పని చేస్తున్న సిబ్బంది, కార్మికులు, ఉద్యోగులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓటు కలిగినవారు ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై ఆందోళనలు

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 16: సింగరేణి యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై దశలవారీగా ఆందోళనలు చేయనున్నట్లు టీబీజీకేఎస్ ఆర్జీ-2 డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు చెరుకు ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన డివిజన్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏరియా పిట్ కమిటీ గౌరవ సలహాదారుడిగా కొప్పుల శ్రీనాథ్, కార్యదర్శిగా దాసరి శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శిగా గెల్లు సదయ్య, ఏ ప్రవీణ్, సెక్షన్ ఇన్‌చార్జిగా లింగారెడ్డి, టీ రాజమౌళిని ఎన్నుకున్నారు. యాజమాన్యం కార్మిక సమస్యలు పరిష్కరించడంలో ఆలసత్వం ప్రదర్శిస్తుందని అయిలీ శ్రీనివాస్ ఆరోపించారు.

సమస్యలు పరిష్కరించాలి

గోదావరిఖని, నవంబర్ 16: ఈ నెల 28న నిర్వహించనున్న స్ట్రక్చర్ సమావేశంలో రిటైర్డ్ కార్మికుల సమస్యలను ఏఐటీయూసీ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కోరారు. శనివారం హైదరాబాద్‌లో ఏఐటీయూసీ నాయకులను కలిశారు. ఇక్కడ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళ్వాందర్ వేణుమాధవ్, కోశాధికారి విజయబాబు, ఉపాధ్యక్షుడు బంగారి రాజయ్య, బీరయ్య, పార్థసారధి, వెంకటరాజిరెడ్డి, లక్ష్మీనారాయణ ఉన్నారు.

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

మంథని/మంథని రూరల్, నవంబర్16: కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డీ వేణు సిబ్బందిని ఆదేశించారు. మంథనిలోని వ్యవసాయ మార్కెట్‌యార్డు, ఎక్లాస్‌పూర్‌లోని కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. ఆయన వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, తదితరులు ఉన్నారు.

గోదావరి హారతి కరపత్రాల ఆవిష్కరణ

మంథని, నవంబర్ 16: మంథనిలో ఈ నెల 18న నిర్వహించనున్న గోదావరి హారతి కార్యక్రమ కరపత్రాలను నిర్వాహకులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోదావరి హారతి రాష్ట్ర కోకన్వీనర్ క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ, గోదావరి హారతి కార్యక్రమాన్ని వచ్చే సోమవారం సాయంత్రం మంథని గోదావరి తీరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇక్కడ సమితి సభ్యులు శ్రీనివాస్, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, మేడగోని రాజమౌళిగౌడ్, పార్వతి టీచర్, రామడుగు మారుతి, నాంపల్లి రమేశ్, మాడిశెట్టి సుదర్శన్, బొల్లంపల్లి లక్ష్మణ్, అన్నపూర్ణ, ఉష, బండారి సునీత, తదితరులు ఉన్నారు.

రక్తదాన శిబిరం

కోల్‌సిటీ, నవంబర్ 16: తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులను ఆదుకునేందుకు గానూ ఐఏఎస్ అధికారి నరహరి ఆదేశాల మేరకు 32వ డివిజన్ కార్పొరేటర్ ఐత శివకుమార్ ఆధ్వర్యంలో చిన్నారి అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం గోదావరిఖని ఎల్‌బీ నగర్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. మొత్తం 93యూనిట్ల రక్తాన్ని రెడ్‌క్రాస్ సొసైటీకి అప్పగించారు. ఇక్కడ ఫౌండేషన్ సభ్యులు రమేశ్, రాజేందర్, నాగార్జున, రాగుల కిరణ్, రాజేశ్, రవి, అరవింద్, శ్రీకాంత్, పల్లె ప్రశాంత్, సుధీర్, కుమార్, సతీశ్, స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక ప్రతినిధి గోలివాడ చంద్రకళ, తదితరులు ఉన్నారు.

రేణుక ఎల్లమ్మ ఆలయంలో చోరీ

కమాన్‌పూర్, నవంబర్ 16: మండల కేంద్రంలోని పిల్లిపల్లెలో గల రేణుక ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. అమ్మవారి మెడలోని సుమారు ₹20వేల విలువైన పుస్తెలు అపహరణకు గురయ్యాయి. సమాచారం మేరకు ఎస్ఐ కొట్టె ప్రసాద్ సిబ్బందితో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించారు. శనివారం గౌడ కులపెద్దలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

చట్టాలపై అవగాహన కలిగిఉండాలి

మంథని, నవంబర్ 16: విద్యార్థులు చిన్నప్పటి నుంచే చట్టాలపై అవగాహన కలిగిఉండాలని మంథని అదనపు జూనియర్ సివిల్ జడ్జి మూల స్వాతిగౌడ్ సూచించారు. జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంథనిలోని కోర్టులో బాలకార్మిక నిర్మూలన చట్టాలపై విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిబాబు, ఉపాధ్యక్షుడు రఘోత్తమరెడ్డి, న్యాయవాదులు శశిభూషణ్ కాచే, కూ సత్యనారాయణ, రమణకుమార్‌రెడ్డి, ఆంజనేయులు, సుభాష్, శ్రీనివాస్, టీచర్లు భరత్‌రెడ్డి, కుమార్, ఏఎస్ఐ మల్లయ్యగౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

బకాయిదారులపై చర్యలకు రంగం సిద్ధం

కోల్‌సిటీ, నవంబర్ 16: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్ను బకాయిదారులపై చర్యలకు అధికారులు రంగం సిద్ధం చేశారు. కార్పొరేషన్‌లో తొలిసారిగా రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించి పన్నులు చెల్లించని మొండి బకాయిదారులను గుర్తించి నోటీసులు జారీ చేశారు. ఇప్పటివరకు కార్పొరేషన్‌కు పెద్ద మొత్తంలో ఆస్తి పన్ను బకాయిపడిన వారి జాబితాను రూపొందించి కలెక్టర్‌కు సమర్పించారు. ఆయన ఆదేశాల మేరకు రామగుండం తహసీల్దార్ ఫారం1, 2, 4 నోటీసులను బకాయిదారులకు పంపించారు. ఈ నోటీసులను అందుకున్న వారిలో కొందరు స్పందించగా బల్దియాకు ₹24, 69,529 వసూళ్లయ్యాయి. ఇంకా చెల్లించని బకాయిదారుల ఆస్తులను జప్తు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం

కమాన్‌పూర్, నవంబర్ 16: మండల కేంద్రంలోని కంఫర్ట్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు గోదావరిఖనికి చెందిన శ్రీకాంత్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య బృందం సునీల్, మోహన్, వెంకటేశ్, వైద్యులు రేణుక, సిరిచందన, ప్రహర్ష, సంధ్య చిన్నారులకు దంత పరీక్షలు చేసి.. అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. ఇక్కడ ప్రిన్సిపాల్ వినయ్, సౌమ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

కృత్రిమ కాళ్లు అందజేత

పెద్దపల్లి కమాన్, నవంబర్ 16: బొంపల్లికి చెందిన మల్లెత్తుల శంకరయ్య, పెద్దపల్లికి చెందిన అరికిల్ల రాయమల్లు ప్రమాదవశాత్తు కాళ్లు కోల్పోయారు. ఈ క్రమంలో ఆలయ ఫౌండేషన్ ఫౌండర్ పరికిపండ్ల నరహరి (ఐఏఎస్) ఆదేశాల మేరకు భగవాన్ మహవీర్ సేవా సంస్థాన్ సహకారంతో శనివారం పెద్దపల్లిలో శంకరయ్య, రాయమల్లుకు ఫౌండేషన్ సభ్యులు కీర్తి నాగార్జున, తెట్ల రమేశ్‌బాబు, రాజేంద్ర కృతిమ కాళ్లు అందజేశారు.

మోసపూరిత హామీలతో అధికారంలోకి కాంగ్రెస్



మాట్లాడుతున్న రవీందర్, పక్కన నేతలు

రామగిరి నవంబర్ 16: ఆరు గ్యారంటీలు, 420 మోసపూరిత హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శంకేసి రవీందర్, కమాన్‌పూర్ ఏఎంసీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా వంచన నిరసనలో భాగంగా శనివారం సెంటినరీ కాలనీలోని విన్నీ బ్యాంకెట్ హాల్ జరిగిన బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో మాట్లాడారు. వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని.. సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చి ఏడాది కావస్తున్నా మాట నిలబెట్టుకోలేదన్నారు. దేవుళ్లమీద ఒట్టేసిన రేవంత్‌రెడ్డి సగం మందికి కూడా మాఫీ చేయకుండా మొండి చేయి చూపించారని ఆరోపించారు. ఇక్కడ నాయకులు కుమార్ యాదవ్, కొండవేన ఓదెలు, కాపురబొయిన భాస్కర్, మారగోని కుమారస్వామి, అల్లం తిరుపతి, కామ శ్రీనివాస్, బడికెల శ్రీనివాస్, మోడగోని రాజన్న ఉన్నారు.

గ్యారంటీలు అమలు చేయాలి

కోల్‌సిటీ, నవంబర్16: ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ సర్కారు వెంటనే అమలు చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి డిమాండ్ చేశారు. గోదావరిఖనిలో శనివారం నిర్వహించిన మహాసభకు ముఖ్యాతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 23, 24తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే సమాఖ్య నిర్మాణ కౌన్సిల్‌కు సభ్యులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఇక్కడ తాండ్ర సదానందం, మల్లయ్య, మోహన్, కనకరాజ్ ఉన్నారు. అనంతరం కమిటీ గౌరవాధ్యక్షురాలిగా ఓదెమ్మ, అధ్యక్షురాలిగా విజయ, ప్రధాన కార్యదర్శిగా రమ, ఉపాధ్యక్షురాలిగా తిరుమల, సుజాత, సౌజన్య, సహాయ కార్యదర్శులుగా రేణు క, విజయలక్ష్మిని ఎన్నుకున్నారు.

సర్వేపై సమీక్ష

రామగిరి, నవంబర్ 16: సమగ్ర సర్వేపై మండల పరిషత్‌లో ఎంపీడీవో శైలజారాణి శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇక్కడ ఎంపీవో ఉమేశ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పల్లె అనిత, పర్కల శారద, డీటీ మానస, ఏవో శ్రీకాంత్, ఆర్ఐలు మహేశ్, రేవెళ్లి నిహారిక, ఐకేపీ ఏపీఎం స్వరూపరాణి, ఏఈ వాసవి, ఈసీ లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

డీవైఎస్‌వోకు సన్మానం

సుల్తానాబాద్, నవంబర్ 16: కరీంనగర్ జిల్లా డీవైఎస్‌వోగా బాధ్యతలు స్వీకరించిన ఉట్కూరి శ్రీనివాస్‌ను శనివారం సుల్తానాబాద్ పట్టణానికి చెందిన క్రీడా ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఇక్కడ రాష్ట్ర బేస్‌బాల్ సంఘం సంయుక్త కార్యదర్శి ఎండీ యూనస్‌పాషా, తెలంగాణ ఖోఖో సంఘం రెఫరీ బోర్డు కన్వీనర్ వంగపల్లి సూర్యప్రకాశ్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు బిట్రి శ్రీనివాస్, జిల్లా జూడో సంఘ ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్, జిల్లా టగ్ ఆఫ్ వార్ సంఘం కార్యదర్శి అలేటి సంపత్‌కుమార్ ఉన్నారు.

కార్యదర్శిగా శ్రీనివాస్

గోదావరిఖని, నవంబర్ 16: ఏఐటీయూసీ ఆర్జీ-1 సివిల్ విభాగం కార్యదర్శిగా దాసరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. శుక్రవారం రాత్రి భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన యూనియన్ సివిల్ డిపార్ట్‌మెంట్ డెలిగేట్ల సమావేశంలో శ్రీనివాస్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇక్కడ ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోశం, ఉపాధ్యక్షులు మాదన మహేశ్, సంకె అశోక్, రంగు శ్రీనివాస్, బిట్టి వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, సతీశ్‌బాబు, సిద్దమల్ల రాజు, సాయన్న, సోహెల్, చక్రపాణి, నాయిన శంకర్, శంకరయ్య, తదితరులు ఉన్నారు.